# చెంపదెబ్బ

**హోతా పద్మినీదేవి**




శంకర్ గదిలో ఉన్న కంప్యూటర్ డెస్క్ టాప్‌లో అపర్ణ ఫోటో చూసిన చిదంబరం తలపై పిడుగుపడ్డట్టయింది. కొన్ని క్షణాలు ఆశ్చర్యం! కొడుకు ప్రేమలో పడేంత పెద్దవాడయిపోయాడా అని. ఎందుకంటే శంకర్ ఆయన దృష్టిలో పసివాడే మరి. మరు నిముషం ఆగ్రహావేశాలతో ఉడికిపోయాడు.

'అపర్ణ ఎర్రగా బుర్రగా ఉందని మోజు పడుతున్నట్లున్నాడు వెధవ! తమ కంటే హోదాలో అంతస్థులో ఎన్నో మెట్లు కింద ఉన్న ఆ పిల్లని పెళ్లి చేసుకుని వీడేం సుఖపడగలడు? శంకర్ నిజంగా ఆ ఇంటి అల్లుడయితే వాడిని నాలుగు రోజులు ఇంట్లో ఉంచుకుని అన్నమైనా పెట్టగలడా ఆ రంగనాథం. కాలేజీలో పాఠాలు చెప్పుకుని జీతం రాళ్ల మీద బతికేవాడు. అల్లుడి ముద్దు ముచ్చటలేం తీర్చగలడు?' హేళనగా అనుకున్నాడు.

శంకర్ అపర్ణ ఫోటోని కంప్యూటర్‌లో పెట్టుకున్నాడంటే ఇది వాడు కచ్చితంగా ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నట్టే. కొడుక్కి తమ కంటే స్థితిపరుల సంబంధం తేవాలని ఎన్ని కలలు కంటున్నాడు? ఆ కలలు కల్లలు కావల్సిందేనా? తలలో నరాలు తెగిపోతాయేమో అన్నంత టెన్షన్.

ఆ విషయంలో కొడుకుతో గొడవ పడి ప్రయోజనం లేదని చిదంబరానికి తెలుసు. ఇంజనీరింగ్ పాసయి కేంపస్ సెలక్షన్‌లో ఇన్ఫోసిస్‌లో, ఉద్యోగం వచ్చిన శంకర్ తనని ఎదిరించి అపర్ణని పెళ్లి చేసుకోక ముందే తనే వాడి మెడలు వంచి పెళ్లి చేయాలి.

ఆ రాత్రి కొడుకు దగ్గర కూర్చుని సాధ్యమైనంత మృదువుగా స్వరం మార్చి అన్నాడు- "నీకు పెళ్లి చెయ్యాలనుకుంటున్నాను"

"నాకా? అప్పుడే పెళ్లేమిటి నాన్నా?" నవ్వేడు శంకర్.

"మనకి కావల్సినప్పుడు మంచి సంబంధం వస్తుందా? ఎలాగూ నీకు ఉద్యోగం రెడీగా ఉంది. ఇప్పుడు సంబంధం కుదుర్చుకుని, నిశ్చితార్థం చేసుకుని ఉద్యోగంలో చేరాకే పెళ్లి చేసుకో"

"నేను ఉద్యోగం చెయ్యాలనుకోడం లేదు నాన్నా! అమెరికాలో ఎమ్.ఎస్. చెయ్యాలనుకుంటున్నాను"

కొడుకు నోటి వెంట 'అమెరికా' అన్న మాట వినగానే చిదంబరం ముఖంలో వింత వెలుగు వచ్చింది. ఆయన మెదడు కేలిక్యులేటర్ కంటే వేగంగా లెక్కలు కట్టింది.


శంకర్ అమెరికాలో చదువుకుంటే, అది వరుడిగా అతనికి అదనపు అర్హత అవుతుంది. అంతకు మించి అతను అమెరికా వెళ్లడం వల్ల అపర్ణకి దూరమయిపోతాడు. ఎదురుగా బంగినపల్లి మామిడిపండు లాంటి అమ్మాయి కంటికింపుగా కనిపిస్తుంటే వయసులో ఉన్న మగవాడి మనసు చలించకుండా ఉంటుందా?

కొడుకు తనంతట తనే అమెరికా వెళ్తానంటుంటే చిదంబరం సంతోషంతో ఉక్కిరిబిక్కిరయిపోయాడు. ఆ ఆనందాన్ని ముఖంలో కనిపించనియ్యకుండా ప్రోత్సహిస్తున్నట్టు అన్నాడు.

"చదువుకో! బాగా చదువుకో! ఎమ్.ఎస్. చేశాక ఎం.బి.ఎ. కూడా చెయ్యి"

"వీసాకి అప్లై చెయ్యాలి" అన్నాడు శంకర్.

☆☆☆



శంకర్‌కి అమెరికాలో ఎమ్.ఎస్. చెయ్యడానికి మంచి యూనివర్సిటీలో సీటు వచ్చింది. అతన్ని ఫ్లయిట్ ఎక్కించి గుండెల నిండా ఊపిరి పీల్చుకున్నాడు చిదంబరం.

"ఏమేవ్! ఇలా తగలబడు"

ఆ రోజు ఉదయం వంటింట్లో ఉన్న భార్యని పిలిచాడు.

వరలక్ష్మి బయటకొచ్చింది.

"ఏం కావాలండీ?"

"నిజం కావాలి" కరుగ్గా ధ్వనించిందాయన స్వరం.

"నిజమా? ఏ విషయంలో, అయినా నేను మీతో ఎప్పుడైనా అబద్ధం చెప్పానా?"

"ఆ స్కూలు టీచరు రంగనాథం కూతురు అపర్ణని పెళ్లి చేసుకోమని శంకర్‌ని నువ్వు ప్రోత్సహించావా లేదా?"

"రంగనాథంగారు స్కూల్ టీచరు కాదు కాలేజీలో లెక్చరర్ కదండీ!"

"రెండింటికి పెద్ద తేడా లేదు. చిన్న స్కూలు, పెద్ద స్కూలు అంతే! ఎదురు ప్రశ్నలడక్క, నేను అడిగిన దానికి జవాబియ్యి" హుంకరించాడు.

"అపర్ణని పెళ్లి చేసుకోమని శంకర్‌ని నేను ప్రోత్సహించడమేమిటండీ? అయినా ఈ ఇంట్లో నా మాట చెల్లుతుందనే, నేనా పని చేస్తానా?"

"ఎదురు ప్రశ్నలడగద్దన్నానా?" కళ్లెర్ర చేశాడు.

"వాడికి ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశం ఉందని నాకు తెలియదు. నేను వాడిని ప్రోత్సహించలేదు"

"నిజమేనా?"

"నిజమేనండీ!"

"మీ అమ్మ మీద ఒట్టేసి చెప్పు"

డెబ్భై ఏళ్ల వృద్ధురాలయిన తన తల్లిపై ఒట్టెయ్యమంటున్న ఆయన్ని ఆవిడ నిర్వికారంగా చూసింది. పెళ్లయిన పాతికేళ్లలో అలా ఒట్టు పెట్టించడం ఆయనకో దిక్కుమాలిన హాబీగా మారిపోయింది మరి.

"మా అమ్మ మీద ఒట్టు. అపర్ణని పెళ్లి చేసుకోమని నేను వాడిని ప్రోత్సహించలేదండి"

"సరేలే! వెళ్లి వంట తగలెయ్యి"

ఆవిడ వంటింట్లోకి వెళ్లబోతూ ఆగి అంది. "అపర్ణ చాలా అందగత్తె. పైగా చాలా మంచి పిల్ల. మన వాడికి ఈడు, జోడూను ఆలోచించండి"

మరుక్షణం ఆవిడ చెంప చెళ్లుమంది.

"నోర్ముయ్! మరోసారి ఆ మాట మాట్లాడావంటే నిన్ను చంపేస్తాను. మా నాన్న నాకు అణాకాణీ సంబంధం చేశాడు. నేను నిన్ను చేసుకున్నది చాలు. నా కొడుక్కి అలాంటి సంబంధం చెయ్యను గాక చెయ్యను" పళ్లు కొరుకుతూ అన్నాడు.

ఆవిడ గుడ్ల నీరు కక్కుకుంటూ లోపలకి వెళ్లిపోయింది. భర్త తన పుట్టింటి వాళ్లని దరిద్రులని తిట్టడం ఆవిడకి కొత్త కాదు. ఇప్పుడావిడకి కన్నీళ్లొచ్చింది భర్త తనని కొట్టినందుకు కాదు. అపర్ణలాంటి మంచి అమ్మాయిని కాదంటున్నందుకు. శంకర్ అపర్ణని ఇష్టపడినా భర్త వాళ్ల పెళ్లికి అంగీకరించడని ఆవిడకి తెలుసు. డబ్బుకి, హోదాకి ఆయన ఎంత ప్రాముఖ్యతనిస్తాడో డబ్బు లేని వాళ్లంటే ఆయనకెంత చులకన భావమో ఆవిడకి తెలుసు.

☆☆☆

శంకర్ ఎమ్.ఎస్. పూర్తి చేసి అమెరికాలో ఉద్యోగంలో చేరాడు. చిదంబరం కొడుక్కి పెళ్లి సంబంధాలు చూడడం తీవ్రతరం చేశాడు. కొన్ని సంబంధాలు వధువు తల్లిదండ్రుల స్టేటస్ నచ్చక మరికొన్ని జాతకాలు నప్పక విఫలమవుతున్నాయి. ఆయన మాత్రం ఎక్కడా రాజీ పడడం లేదు. అమ్మాయి అందంగా ఉండాలి, ఆస్తిలో హోదాలో తమకే మాత్రం తీసిపోకూడదు.. ఇవీ చిదంబరం కోరికలు.

'పది కోట్ల ఆస్తికి ఒక్కగానొక్క వారసుడు. వరుడికి కావల్సిన అన్ని అర్హతలు ఉన్న శంకర్‌కి అలాంటి ఇలాంటి సంబంధం చేస్తాడా తను?' అలా అనుకోగానే ఆయన కుడి చెయ్యి అప్రయత్నంగా మీసం మీదకి పోయేది. ఎట్టకేలకు ఆయన అన్వేషణ ఫలించింది. నగరంలోని ప్రముఖ ఇండస్ట్రియలిస్టు జగన్మోహనరావుగారు చిదంబరంతో సంబంధం కలుపుకుంటానని స్వయంగా ఇంటికొచ్చి అడిగారు. "నాకు ఒక్కర్తే కూతురు. నా అల్లుడు నా వ్యాపారానికి వారసుడు కావాలని నా ఆకాంక్ష"అన్నాడు, శంకర్ అమెరికా నుంచి వచ్చి ఇండియాలో స్థిరపడితేనే ఈ పెళ్లి జరుగుతుందని అన్యాపదేశంగా సూచిస్తూ.

శంకర్ అమెరికాలో స్థిరపడడం చిదంబరానికీ ఇష్టం లేదు. ఎందుకంటే వాడు తనకీ ఒక్కగానొక్క కొడుకాయె.

"నేను మా అబ్బాయితో మాట్లాడి తమకి తెలియజేస్తాను" అన్నాడాయన దర్పంగా.

"మీరొకసారి మా ఇంటికొచ్చి మా అమ్మాయిని చూడండి" అన్నాడు జగన్మోహనరావు. తన కూతుర్ని చూసి కాకపోయినా తన ఇంటివైభవాన్ని చూసయినా చిదంబరం తమ సంబంధాన్ని ఒప్పుకుంటాడని ఆయన ధీమా.

చిదంబరం భార్యతో కలసి ఆయన ఇంటికి వెళ్లి అమ్మాయిని చూసి వచ్చాడు. అమ్మాయి అందగత్తె కాకపోయినా ఫర్వాలేదనిపించింది. ముఖ్యంగా ఆ ఇంటి వైభవం ఆయన్ని ఊరించింది. భార్య అభిప్రాయంతో ఆయనకి పని లేదు. శంకర్‌ని ఇండియాకి రప్పించడం ఒకటే మిగిలి ఉంది.

ఆ రాత్రి శంకర్‌కి ఫోన్ చేశాడాయన. కాస్సేపు అవి, ఇవి మాట్లాడాక అన్నాడు-

"నీ కోరిక ప్రకారం నిన్ను అమెరికా పంపాను. ఎమ్.ఎస్ చేసావు. కానీ నువ్వు అక్కడే స్థిరపడితే ఇక్కడ నేను, అమ్మ ఏమైపోవాలిరా? నా మాట విని ఇండియాకి తిరిగి రా"

"అక్కడకొచ్చి ఏం చెయ్యమంటావ్? అక్కడైనా ఏదో ఒక ఉద్యోగం చెయ్యవలసిందేగా"

"ఉద్యోగం చేసే ఖర్మ నీకేమిటిరా? నీకో మంచి సంబంధం వచ్చింది" అంటూ ఆ సంబంధం వివరాలు చెప్పి "ఆయనకి ఒక్కర్తే కూతురు. కోట్ల ఆస్తి. నువ్వా అమ్మాయిని పెళ్లి చేసుకుని ఆయన వ్యాపారానికి వారసుడివి కావాలని ఆయన కోరిక. నేను, అమ్మ ఇవాళ ఆ అమ్మాయిని చూసి వచ్చాం. అమ్మాయి బాగుంది. నువ్వు ఎప్పుడొచ్చేది తెలియజేస్తే నిశ్చితార్థానికి, పెళ్లికి ముహూర్తాలు పెట్టిస్తాను"

"నాకు మీరు సంబంధాలు చూడద్దు. నాన్నా! నేనొక అమ్మాయిని ఇష్టపడుతున్నాను. ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నాను" అన్నాడు శంకర్ తొణక్కుండా.



## శ్రియ ఆశలు

మొన్నటిదాకా తెలుగులో బిజీగా వున్న శ్రియకి ఇప్పుడు అస్సలు తెలుగు చిత్రాలే లేవు. అయితే తను 'పిస్తా', 'మల్లన్న' సినిమాల తర్వాత కచ్చితంగా తెలుగులో ఆఫర్లు సంపాదించుకోగలను అనే ధీమాతో వుందిట. ఈ రెండూ తెలుగులో డబ్బింగ్ అయిన తమిళ సినిమాలే. డైరెక్ట్ తెలుగు సినిమా అవకాశాలు తనకి వస్తాయని, రావాలనే కోరికతోనే కాబోలు ఇటీవలే తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని కొత్త ఉత్సాహంతో ముందుకెళుతోందిట.

"ఏమిటీ?" చిదంబరం కెవ్వుమన్నట్టున్నాడు. "ఎంతకి తెగించావురా దరిద్రుడా, కన్నతండ్రిని నాతో మాట మాత్రంగానైనా చెప్పకుండా..." షాక్, తిన్న భావం ఆయన స్వరంలో. "ఇంతకీ నువ్వు కోరి వరించినదెవర్ని? దొరసానినా? నీగ్రో పిల్లనా?"

"మనవాళ్లే! ఆ అమ్మాయి నీకు బాగా తెలుసు"

"ఎవర్తది?"

"అపర్ణా? నీకు అదెక్కడ దాపురించిందిరా?"

"నాతోబాటు ఎమ్.ఎస్.చేసింది"

"ఓరి వెధవా! నా కొంప ముంచావు కదురా! నువ్వసలు నా కొడుకువే కాదు. నువ్వు నాకు పుట్టనే లేదనుకుంటాను. నాకు చెప్పకుండా..."

తండ్రి మాట పూర్తి కాకుండానే మధ్యలో అడ్డుపడ్డాడు.

"నీ ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా నేను ఆ అమ్మాయిని పెళ్లి చేసుకుంటే నీ ఆస్తిలో నాకు చిల్లిగవ్వ ఇవ్వనని నన్ను బెదిరిస్తావు అంతేగా? నాకు నీ ఆస్తి అక్కర్లేదు. నా సంపాదన చాలు" టక్కున ఫోన్ పెట్టేశాడు శంకర్.

చిదంబరం తనలోని సర్వశక్తులు ఉడిగిపోగా పాలిపోయిన ముఖంతో సోఫాలో కూలబడిపోయాడు. శంకర్ ఎమ్.ఎస్. చెయ్యడానికి అమెరికా వెళ్తాననగానే అపర్ణ నుంచి వాడిని దూరం చెయ్యడానికి అదే మార్గం అనుకున్నాడు.

లక్షలు ఖర్చు పెట్టి వాడిని అమెరికా పంపాడు. కానీ అపర్ణ, ఎమ్.ఎస్. చెయ్యడానికి అమెరికా వెళ్లడమేమిటి? వాళ్లిద్దరూ అక్కడ కలుసుకోడమేమిటి? అసలు ఈ విషయం తనకింత ఆలస్యంగా తెలియడానికి కారణం రంగనాథం మూడేళ్ల కిందట ఈ ఊరు నుంచి మకాం ఎత్తెయ్యడమే!

'హోరి భగవంతుడా! ఇలా జరిగిందేమిటి? తమతో ఆస్తిలో, అంతస్తులో ఏమాత్రం సరితూగని రంగనాథం కూతురు అపర్ణ తన కోడలా?' చిదంబరానికి తల తిరిగిపోతోంది.

☆☆☆

రెండు నెలల తర్వాత..

ఫోన్ మోగగానే రిసీవ్ చేసుకున్న చిదంబరం కొడుకు స్వరం విని ఫోన్ పెట్టెయ్యబోయాడు.

"ఆగు నాన్నా! ప్లీజ్ నేను చెప్పేది విను" శంకర్ బతిమాలే ధోరణిలో అన్నాడు.


"నాన్నా, నేను నీ తండ్రినని గుర్తుంటే నువ్వు నాకు ఇష్టం లేని పనిచెయ్యవు, నా ఉద్యోగం పోయింది నాన్నా!" శంకర్ స్వరం దీనంగా ఉంది.

"ఏమిటీ!" కొడుకు ఎందుకు ఫోన్ చేశాడో చిదంబరానికి కొత్త అర్థమయింది.

"ప్రస్తుతం ఇక్కడ పరిస్థితులు లేమీ బాగాలేవు నాన్నా! వేలమందిని ఉద్యోగాలలోనుంచి తీసేసి ఇండియాకి పంపేస్తున్నారు. పేపర్లలో చూసే ఉంటావు"

"చూశాను" పొడిగా అన్నాడు.

"నేను త్వరలో ఇండియాకి వస్తున్నాను"




"నీకు నీ పెళ్లానికి హారతివ్వడానికి హారతి పళ్లెం రెడీ చేసుకోమనా ఫోన్ చేశావ్?"

"నేను అపర్ణని పెళ్లి చేసుకోనని చెప్పేశాను నాన్నా! ఇక్కడ పరిస్థితులు చక్కబడడానికి ఎంత కాలం పడుతుందో తెలియదు. ఇక్కడే ఉంటే ఏ రెస్టారెంటులోనో పెట్రోలు బంకులోనో పనిచేస్తూ బతకాలి. అందుకే ఇండియాకి వచ్చి జగన్మోహనరావుగారమ్మాయిని పెళ్లి చేసుకుంటాను"

చిదంబరానికి ఆనందంతో కాళ్లు చేతులు ఆడలేదు.

"ఇప్పుడే నేను జగన్మోహనరావుగారితో మాట్లాడతాను. నువ్వు వీలయినంత త్వరలో ఇక్కడకొచ్చెయ్యి" అన్నాడాయన.

☆☆☆

శంకర్ అమెరికా నుంచి వచ్చిన మరునాడే చిదంబరం భార్యా సమేతుడై కొడుకుని తీసుకుని జగన్మోహనరావుగారి ఇంటికి పెళ్లి చూపులకి వెళ్లాడు. తనకెదురుగా కూర్చున్న ప్రియాంకని చూశాడు శంకర్. సామాన్యమైన రూపురేఖలతో ఉన్న ఆమెని, అపర్ణతో పోల్చకుండా ఉండలేక పోయాడతను.

'అపర్ణకి అందం, చదువు ఉన్నాయి. ప్రియాంకకి, అందం తప్ప అన్నీ ఉన్నాయి' అనుకోగానే అతని మనసు ఆటోమేటిగ్గా ప్రియాంక వైపు మొగ్గు చూపించింది.


"అమ్మాయితో విడిగా మాట్లాడాలనుకుంటే మాట్లాడు బాబూ!" అన్నాడు జగన్మోహనరావు.

"అక్కర్లేదండీ!" అన్నాడు శంకర్. అతని ముఖంలోని వెలుగు చూడగానే చిదంబరానికి, జగన్మోహనరావుకే కాదు ప్రియాంకకి కూడా అర్థమయింది అతను ఈ పెళ్లికి సుముఖంగా ఉన్నాడని.



## అన్నీ మంచిరోజులే!

తెలుగులో మంచి పాపులారిటీ సంపాదించుకున్న అనుష్క త్వరలో తమిళనాట కూడా తనదైన గుర్తింపు తెచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమధ్య 'రెండు' అనే తమిళ చిత్రంలో నటించిన అనుష్క ఆ సినిమా ఫ్లాప్ కావడంతో వెనుతిరగాల్సి వచ్చింది. తెలుగులో 'అరుంధతి' ఘనవిజయం సాధించడంతో అటు తమిళ సినీ పరిశ్రమ దృష్టికూడా ఆమె మీద పడిందిప్పుడు. తమిళంలో క్రేజీ హీరో విజయ్‌తో ప్రస్తుతం ఆమె చేస్తున్న చిత్రం తప్పకుండా హిట్టయ్యే అవకాశాలే ఎక్కువ అంటున్నారు సినీజనాలు.




“మీరు అనుమతిస్తే శంకర్‌తో నేను విడిగా మాట్లాడా లనుకుంటున్నాను” అంది ప్రియాంక హఠాత్తుగా.

‘అబ్బో చాలా ఫాస్టన్నమాట’ మనసులోనే అబ్బురప డ్డాడు శంకర్.

అందరూ వాళ్లిద్దరినీ విడిగా వదిలి బయట కెళ్లిపోయారు.

ప్రియాంక ఎలాంటి ఉపోద్ఘాతాలు లేకుండా సూటిగా అడిగింది-

“మీరు అమెరికా నుంచి ఎందుకు తిరిగొచ్చేశారు?”

“మీకు తెలుసు. మా అమ్మా నాన్నలకి నేనొక్కడినే. మా నాన్నగారికి నన్ను చదువు కోసం కూడా అమెరికా పంపడం ఇష్టం లేదు. ఎమ్.ఎస్. అయిన దగ్గర నుంచి ఎప్పుడు తిరిగొస్తావని గొడవ”

“ఐసీ! మీరు ఎమ్.ఎస్. ఏ యూనివర్సిటీలో చేశారు?”

“వెస్ట్ వర్జీనియా!”

“అవునా? నా ఫ్రెండ్ కూడా అదే యూనివర్సిటీలో ఎమ్.ఎస్. చేసింది”

“అవునా?” చిరునవ్వుతో చూశాడు.

“యా! అపర్ణ ఇంటర్‌లో నా క్లాస్‌మేట్. వాళ్ల నాన్నగారు ఇక్కడే లెక్చరర్‌గా పనిచేసేవారు”

అపర్ణ పేరు వినగానే శంకర్ ముఖంలో రకరకాల భావాలు ముప్పిరిగొన్నాయి.

“తను నేను ఇంచుమించు వారానికొకసారి ఫోన్‌లో మాట్లాడుకుంటూనే ఉంటాం. తనతోబాటు ఇక్కడ బి.టెక్ చదివిన ఒక అబ్బాయి అనుకోకుండా అమెరికాలో కలిశాడుట. ఎమ్.ఎస్ ఇద్దరూ ఒకే యూనివర్సిటీలో చేశారుట. ఆ అబ్బాయి ఒక శుభ ముహూర్తంలో ‘ఐ లవ్ యూ’ అని చెప్పాడుట. అపర్ణ కూడా అప్పటికే అతనితో పీకలలోతు ప్రేమలో మునిగిపోయిందిట. ఇద్దరికీ ఉద్యోగాలు రాగానే అతను పెళ్లి ప్రస్తావన తెచ్చాడుట. ఇది ఓకే అందిట. ఈలోగా అతని ఉద్యోగం పోయిందిట. అతను ఏం ఆలోచించుకున్నాడో మరి నిన్ను పెళ్లి చేసుకోనని చెప్పి ఇండియాకి వచ్చేశాడుట”



శంకర్, తెచ్చి పెట్టుకున్న నవ్వుతో అన్నాడు. “ఆమెని తిరస్కరించడానికి అతని పరిస్థితులేమిటో!”

“నిజమే పాపం! అమెరికాలోనే ఉండి మరో ఉద్యోగం దొరికే వరకు అవస్థ పడడమా లేక ఇండియాకి తిరిగొచ్చి కోట్ల ఆస్తికి ఒక్కగానొక్క వారసురాలయిన అమ్మాయిని పెళ్లి చేసుకుని మామగారి బిజినెస్‌కి వారసుడు కావడమా అని తెగ ఆలోచించి చివరికి రెండోదే బెటరనుకుని ఇండియాకి తిరిగొచ్చేసి ఉంటాడు”

శంకర్ నల్లబడిన ముఖంతో నేలచూపులు చూస్తున్నాడు.

“అపర్ణ నాకంతా చెప్పింది శంకర్! మీ సంబంధాన్ని విరమించుకోమని మా డాడీకి ఎప్పుడో చెప్పేశాను. మరి ఈ పెళ్లిచూపుల తతంగం ఎందుకని అడుగుతారేమో! నాకు తెలిసిన మీ నిజ స్వరూపాన్ని మీకు తెలియజెప్పడానికి” ప్రియాంక సోఫాలోంచి లేచింది.

శంకర్ చెంప చెళ్లుమంది. అతను అప్రయత్నంగా చెంప తడుముకున్నాడు. ప్రియాంక తనని కొట్టిందా? లేదే! మరి తన చెంప చెళ్లుమనిపించిందెవరు? తన అంతరాత్మా? అవునేమో!

“గుడ్ బై!” ప్రియాంక చరచర అక్కడ నుంచి వెళ్లిపోయింది.

శంకర్ నల్లబడిన ముఖంతో నేలచూపులు చూస్తున్నాడు. తను అపర్ణని తిరస్కరించినప్పుడు ఆమె కళ్లలోని బాధావేదనలు, ఆమె కన్నీళ్లు గుర్తుకొస్తున్నాయతనికి.

తనతోబాటు ఆమె కూడా అమెరికా నుంచి వచ్చేస్తానంది. ఇద్దరం, ఇండియాలో ఉద్యోగాలు వెతుక్కుందామంది. అప్పటికే అపర్ణ కంటే ప్రియాంకని పెళ్లి చేసుకోవడమే లాభదాయకం అనిపించిన తను- “నీకు ఇక్కడ ఉద్యోగం ఉంది కదా నాకోసం నీ కెరీర్‌ని పాడు చేసుకోకు” అని ఆమె ప్రేమని తిరస్కరించి వచ్చేశాడు. కాదు.. నిర్దాక్షిణ్యంగా ఆమె హృదయం మీద నుంచి నడిచి వచ్చేశాడు. తను అపర్ణని తిరస్కరిస్తే ప్రియాంక తనని తిరస్కరించింది. తిరస్కారం ఇంత చేదుగా ఉంటుందా? అతని అంతరాత్మ అతన్ని మళ్లీ మళ్లీ చెంపదెబ్బ కొడుతూనే ఉంది.

☆

## కొత్త సంచలనం

దాదాపు పది పదిహేనేళ్ల క్రితం కామసూత్ర కండోమ్స్ యాడ్‌లో నటించి పూజాబేదీ సంచలనం సృష్టించింది. ఆ తర్వాత మళ్లీ సినిమా తారలు ఆ యాడ్‌లో కనిపించలేదు. మళ్లీ ఇప్పుడు ఓ బాలీవుడ్ భామని తమ యాడ్‌లో నటింపచేయాలని ఆ కంపెనీ భావిస్తోందిట. ఒకటి రెండు తెలుగు చిత్రాల్లో కూడా నటించిన హిందీ హీరోయిన్ ఆర్తీ ఛబ్రియా కొత్త కామసూత్ర యాడ్స్‌లో యాక్ట్ చేసేందుకు రెడీ అవుతోందని వినిపిస్తోంది. మరి ఆర్తీ ఎంత సంచలనం సృష్టిస్తుందో!